సరస విరసాలు

ఏ శుభముహూర్తాన అయిందోగాని మా వివాహం—నాకూ మాఆవిడకు తూర్పు తెల్లారటమాలస్యం, చుక్కెదురు. నేను ఏదో బింకంగా—నిండుగా ఉండాలని అతి తెలివిగా మాట్లాడుతూ తీరా ప్రొద్దుక్రుంకే సరికి తెల్లమొహం వేస్తుండేవాడిని. తలుచుకుంటే నాకే విపరీతంగా తోస్తుంది. అసలు నా కప్పుడప్పుడూ అనుమానం కలుగుతూ ఉంటుంది.—నేనంటే ఇంటావిడకు లవలేశం అసంతృప్తి ఏమోనని.

మరి పుస్తకాలలోనే చదివిందో, ఎవరి ఉపన్యాసమో, లేక చెప్పుడు మాటలే విన్నదో—ఎక్కడన్నా ప్రత్యక్షంగానే చూచిందో ఏమోకాని—నన్ను సరసం తెలియని వానిక్రింద జమకట్టి పారేసింది. పోనీ ఆ మాట తనలో తానుకొని ఊరుకోకూడదూ ఉహూఁ! పొరుగింటి పుల్లమ్మతో అనేసింది. ఆ మాట నానని నువ్వుగింజలాగా ఆనోటా ఆనోటా పడి నా కర్ణతాడితమైంది.

నిజం చెప్పాలంటే సరసమంటే ఏమిటో నాకు తెలియదనే చెప్పాలి. రయినా! ఆలుమగల మధ్య సరసాలంటూ ఉంటాయా అనే ధర్మ సందేహం. ఉండనుపో! అవి అందరికీ తెలిసేటట్లు బహిరంగంగా ఉంటాయా? బావా మరదులు—బావ మరదళ్ళు—ఇంకా వరసైన వారితో సరసాలూ ఆడవచ్చు—అవసరమైతే అవకాశం ఉంటే వసంతాలూ చల్లవచ్చు.—

అంతేకాని, పదిమందికీ తెలిసేలా, అందులోనూ, ధర్మపత్నితో సరసమాడటం ఎలాగు? చేసుకున్న దానిని నలుగురిలో చిన్న బుచ్చటం ఎక్కడన్నా సరసమని పించుకొంటుందా—పైగా అలా చేస్తే చూచినవారు—అల్లాంటి వాడిని సరసుడు కాడంటారు. ఎంతకూ నా సమస్యలు అపరిష్కృతంగానే నిల్చిపోయినై.

ఇలా కొదనుకొని నామటుకు నేనొక నిర్ణయాని కొచ్చాను. బహిరంగంగా మా ఆవిడతో సరసాలాడే దమ్ములేదు. ఒకవేళ గుండె దిటవుచేసుకొని ఆడదామన్నా చేత కాదు. ఇంకపోతే ఏకాంతంలో మాత్రమే కావలసినంత అవకాశం. అనుకోవటమే గాని అక్కడ మాత్రం అంత అవకాశం ఉంటుందన్న నమ్మకం ఆలోచించిన కొద్దీ సన్నగిలుతోంది. ఏదో విధంగా ఆమెను ఏడిపించడమే కదా పర్యవసానం. అంటే ఏడిపించటమంటే నా ఉద్దేశం సరసమాడటమనే గాని వేరే దురుద్దేశం కాదు. మరి సరసమంటే సారాంశం నలుగురి ముందూ, ఎదుటివారిని అపహాసించటమేగదా అని, అందుకోసం తీరికైనప్పుడల్లా సాధన చేసేవాడిని.

కాటూరి విజయ సారథి

నాకు రోజూ రాత్రి పడుకోబోయే ముందు ఒక గ్లాసెడు పాలుత్రాగటం చిన్నతనంనుంచీ మా నాయనమ్మ అలవాటు చేసింది. ఏ సందుపాటునో ఆ గ్లాసెడుపాలు తీసుకువచ్చి మా ఆవిడ నా పడకగదిలో పెడుతుంది.

'బాగు బాగు. వజ్రంవంటి ఆలోచన తట్టిందిరా' అనుకొని-గుట్టు చప్పుడుకాకుండా, నాయనమ్మ. పిల్లలు నిద్రపోయాక, వెళ్ళి, మా ఆవిడని తట్టిలేపాను. ఆమె కళ్ళు నులుముకొంటూ లేచింది. మృదువుగా ఆమె చేతిని గ్రహించి, నా మంచం దగ్గరకు తీసుకవచ్చి-"ఇవ్వాళ పాలు పెట్టలేదా?" అని అడిగాను.

ఇంత ఆలోచించి, తెలివిగల పనిచేశాననే అనుకున్నాగాని, కళ్ళయెదుటఉన్న పాలగ్లాసు తీసి ఎక్కడన్నా చాటున పెడదామన్న ఆలోచన తట్టకపోయింది. విరగ్గా విరగ్గా నాకు సరసమాడటానికి ఆ పాలగ్లాసే దిక్కయ్యేసరికి తీసి దాచివేద్దామన్న సంగతే స్ఫురించలేదు. శ్రీమతి నిద్దరమత్తులో ఉండేమో, కొంచెం విసుగ్గా "అదేమిటి ఎదురుగుండా ఉంటేనూ-యీ భాగ్యానికే నిద్దర లేపాలా—" అంది—

నాకూ కొంచెం కోపం వచ్చినా, తమాయించుకొని, ముద్దుగా-లాలనగా-ఇలా తీసురావోయ్ అన్నాను. మా పెళ్ళయిన క్రొత్తలో "ఏమోయ్" అని అంటూ ఉండేవాడిని. రాను రాను ఇద్దరు పిల్లలు పుట్టేసరికి ఎవరన్నా వింటే నవ్విపోతారేమోనని "ఏమే" అనే అనడం ప్రారంభించాను. నాటిరాత్రి ఉన్నట్టుండి అలా "ఏమోయ్" అని పిలిచేసరికి నాకే క్రొత్త అనిపించింది. ఆ మాటలో మా ఆవిడ ముఖంలోనూ కాస్తంత చిరునగవు మెరపు తళుక్కుమన్నది. ఓహో! మన సరసం రసభరితమై పాకాన పడుతోందిరా అని గర్వించాను.

శ్రీమతి చిన్ననాటి సంఘటనలు తలపుకు తెచ్చుకొన్నదో ఏమో ఒక క్రొత్త గమనంతో, ఒయ్యారంగా వెళ్ళి గ్లాసు తెచ్చి చేతి కందించింది. నేను ఆమె పాణిగ్రహించి సరసన కూర్చోబెట్టుకొని "ఏమే! రోజూ నేను పాలుతాగుతూనే ఉన్నానుగా-ఇవ్వాళ ఇద్దరం కలిసితాగుదాం" అన్నాను. మా ఆవిడా అందుకు ఒప్పుకొన్నది. "ఐతే ముందు నువ్వుతాగి తరవాత నాకియ్యి" అన్నాను. "అలాకాదు ముందు మీరుతాగాలి, తరవాత నేను" అని నానోటి కందించింది పాలగాసు. శ్రీమతి ప్రేమానురాగాలకు నా మతిపోయిందో, లేక సరసమాడాలనే ఆత్యాసక్తిలో మరచిపోయానో గాని, మొత్తానికి ఆ చంద్రవదనాన్ని చూస్తూ, కళ్ళతో సౌందర్యాస్వాదన చేస్తూ గ్లాసెడుపాలూ త్రాగి, దానికి వట్టి గ్లాసు చేతికిచ్చాను. ఇంకా ఆగ్లాసులో పాలున్నాయనే భ్రమతో అమితాప్యాయంగా గ్లాసు నందుకొని నోటకరచి వంచుకొంటే చుక్కపాలు లేకపోయేసరికి - నావంక చురచురా చూసింది. నేను పెద్ద ఘనకార్యం చేసినవానిలాగా విరగబడి నవ్వాను. నిజానికి పాలు అన్నీ నేనే త్రాగుతున్నాననే జ్ఞానం నాలో లేదనుకోండి. అయినా, అనుకోకుండా జరిగినా, అందులో నా ప్రయోజకత్వం లేకపోయినా, ఆ సంఘటన కూడ నాకు గర్వకారణమయింది. అది చరచరా వెళ్ళి ముసుగు బిగించి పడుకుంది. ఓహో కోపం వచ్చింది గాబోలనుకొని ప్రక్కన పేనల్లే పడుకున్నాను.

తెల్లవారిం తర్వాత ఆమె ముఖం చూడాలంటే కాస్త సిగ్గనిపించింది. 'అడక అడక సరసమాడితే ఇలా పరిణమించిందేమిరా భగవానులూ' అని నా దుర్విధిని అప్రయ

రగిలిన పగ

డింది. మళ్ళా జంటసర్పాల ఫోటోల్ని తదేకంగా చూశా. వాటిమీద నాకు అదో విధమైన ప్రేమ, సానుభూతి కలిగాయి. కర్టెన్‌మీద జంటసర్పాలు నన్ను దీవించుతున్నట్టుగా తలలూపాయి గాలికి.

"మీ యింటికి వచ్చినందుకు చక్కటి గాథ తెలిసింది. మావాళ్ళందరికీ చెప్తా" అని వచ్చేశాను గబగబా. ★

[దీని సారాంశం కల్పనగాదు. యథార్థం.]

తృంగా నిందించుకొన్నాను. ఆ రాత్రి 'ఎందుకొచ్చింది - అసలే కోపంగా ఉన్న'దని గుప్ చిప్ గా పడుకున్నాను సరసంమాట దేముడెరుగు ననుకొని.

ఇంటిపనులు చక్కబెట్టుకొని, జడలో మల్లెలు ముడిచి కరకంకణ కింకిణీ స్వనంతో అపరలక్ష్మిలా నా భార్య చేతితో తళతళలాడే రజితపాత్ర పట్టుకుని నన్ను దాసి, భుజం పట్టుకుని లేపి కూర్చోబెటి పాలగ్లాసు చేతికందించింది. అహో! నేను నా పుణ్యం పండిందనుకొని పారవశ్యంలో నా చేయి తనంతటతా పాలగ్లాసు నోటికందించేసరికి తెలివి వచ్చింది. తీరా, చూడబోతే వెండి గ్లాసు, త్రాగబోతే వెలితిగ్లాసూను. ఓరా! దెబ్బకొట్టిందిరా అనుకొని దాని ముఖంలోకి చూశాను. "తిక్క వదిలిందా?" అన్నట్లుగా శ్రీమతి ఒక వింతనవ్వు నవ్వింది. పరాజయాన్నంగీకరించక తప్పలేదు. కాని అంతర్యంలో విజయం నాదేనని ఉప్పొంగిపోయాను. సరసం రసకందాయంలో పడి ఎదిరి పక్షంనుంచి దక్కని సమాధానం వచ్చిందనుకొన్నాను. మరి నేను సరసమాడినట్లు నా ప్రయోజకత్వం దానికి తెలిసిందో లేదోనని "విన్న సరసానికలా చేశావే" అన్నాను నా తెలివితక్కువతనానికి నిదర్శనంగా. "సంతోషించినట్లే ఉంది సరసం" అంది మా ఆవిడ. ఆ అనటంలో సరసంగా అనకూడదూ. సరసం చేత కాకపోతే సామాన్యంగా అని ఊరుకోకూడదా - కొంత దురుసుదనం ప్రతిధ్వనించేలా అన్నది. దానితో మళ్ళా నా బింకం నన్నావహించి, "అఘోరించినట్లే ఉంది నీ తెలివి" అని అనిపించింది.

అసలు నేను మా అత్తవారింటికి వెళ్ళనే వెళ్ళను. అథవా వెళ్లానా—మా ఆవిడ నన్ను ముప్పతిప్పలబెటి మూడు చెరువుల నీరూ త్రాగిస్తుంది. దానికి వంతపాడుతూ మా బావమరది, మరదలు పిల్లాను...

ఇది తలుచుకొన్నపుడల్లా నాకు ఆశ్చర్యం కలుగుతూంటేది. మా యింట ఉన్నప్పుడు మా ఆవిడకీ మాయనటనలు, చమత్కారాలు తెలిసినట్లే ఉండేదిగాదు. దాని కన్నవారింటమాత్రం నెరజాణ అయి పూరుకుంటుంది. ఈ మాట ఎప్పుడన్నా మా నాయనమ్మతో నేను అంటే నమ్మదు సరికదా, పైగా దానినే వెనక వేసుకు వస్తుంది. దానికి నోట్లో నాలికే లేదుట, నోట వేలు పెడితే కొరకలేదుట. మరి యీ సంగతి నిజమని ఋజువు చెయ్యటానికి వీలులేక ఊరుకొన్నాను. బహుశా కన్నవారింట దానికి స్థానబలం, హంగుబలం ఉండటంచేత నేమో అలా రెచ్చిపోయేది.

నా పెండ్లయిన కొత్తలో ఓసారి వాళ్ళింటికి వెళ్లాను. ఆ నాడు నా పేరు చెప్పుకుని అందరూ షడ్రసోపేతంగా విందుగుడిచారు. నా నోరూ అరగించకపోలేదనుకోండి. నాకు తీపి అంటే పరమ అసహ్యం. అలాగని అంతకారం తినగలిగిన మగటిమీ లేదు. మా ఆవిడ స్వహస్తాలతో, నా కోసమే అన్నట్లుగా పంచదార ప్రేమ పొందుపరచి జిలేబీలు చేసింది. అంతవరకూ మా అత్తగారే వడ్డిస్తోంది. జిలేబీలు మాత్రం మా ఆవిడే వడ్డించింది. నేను వాటిని ముట్టనైనా ముట్టకుండా వదిలిపెట్టేశాను. దానికి ఒళ్లు మండిందికాబోలు, మా మరదలితో చెప్పి బిడీలోంచి తెప్పించిన కిల్లీలో తీపిసామాను తీసివేయించి—ఆ నాలుగాకుల్లోనూ, "మాంచి" ఘాటైన సున్నంలో కారం మెదిపి యథాప్రకారం ఆకు మడిచి ఇప్పించింది. అసలే భుక్తాయాసంగా ఉండటంతో కిల్లీ చూడంగానే ప్రాణం లేచి వచ్చింది. ఆత్రంకొద్దీ కచాపచా నమిలేశాను ఏం చెప్పమంటారు నా బాధ! అప్పటికీ అరక్షణం భరించాను. ఆ పైన దుర్భరమై, దవడవూడి క్రిందపడుతుందేమో నన్నంత భయం కలిగి రెండు చేతులా అదిమిపట్టి కసితీరా చేసుకొన్న దానిని కసురుకొని రెండు గ్లాసుల మంచినీళ్ళు త్రాగేను. ఆ ఘాటుకెక్కడా ఈ నీళ్ళు చాలలేదు. అంతట శ్రీమతి పకపకా నవ్వుతూ జిలేబీచుట్టలందించింది. నా అసహ్యం ఏమైందోగాని వరసగా నాలుగు జిలేబీ చట్రాలు తినేశాను. "మంచిగా తినమంటే సహించదూ" అంటూ ఎత్తిపొడిచింది. అన్నా! ఎంతపనిచేశావను కొని కాస్సేపు అలకపూనాను. అంతట, మరదలు పిల్ల "బావకు సరసం తెలియదే" అనేసింది. అక్కడితో ఆగక బావమరది- "బావకు నీరసమంటే మహాఇష్టంస్మి!" అని

(31-వ పేజీ చూడండి)

నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నిశ్శక్త, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు డబ్బీ రు 3-4-0. పోస్టేజీరు. 1-1-0

పి. బి. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం,
పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

జమ్మి వారి లివర్ క్యూర్

పసిపాపల లివర్ అండ్ స్ల్పీన్ వ్యాధులకు మా ఖాతాదారుల సౌకర్యము నిమిత్తము, మా డాక్టరుగారు యీక్రింది ప్రదేశములలో ప్రతినెల నిర్ణీతమైన తేదిలలోను, గంటలలోను, తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.

సలహాలిచ్చు వేళలు ఉ॥ 9 నుండి 11 వరకు సా॥ 3 నుండి 5 వరకు

స్థలము	తేదీ	అడ్రసు
నెల్లూరు	6, ఉ॥	అజంతా కఫే, ట్రంకురోడ్.
సికిందరాబాదు	8, ఉ॥	మెసర్సు డి. జే. పరేఖ్ & కంపెని, కెమిస్ట్సు, జామామసీదు.
హైదరాబాదు	9, ఉ॥	మెసర్సు డి. జె. పరేఖ్ & కంపెని కెమిస్ట్సు, రెసిడెన్సీరోడ్.
తెనాలి	12, ఉ॥	కన్యకాపరమేశ్వరి సత్రం.
గుంటూరు	14, ఉ॥	మెసర్సు మెడికల్ స్టోరు, కొత్తపేట.
మచిలీపట్నం	16, ఉ॥	మెసర్సు ఆనంద ఫార్మసీ, కెమిస్ట్సు, మెయిన్ రోడ్డు.
రాజమండ్రి	19, ఉ॥	మెసర్సు ఈశ్వరదాస్ & కంపెని, జాండు కం॥ ఏజెంట్లు 8/101 ఇన్నీస్ పేట.
భీమవరం	20, ఉ॥	మెసర్సు ప్రసాద్ సన్సు&కం, కెమిస్ట్సు,
జంషెడ్ పూర్	(ప్రతినెల ఆఖరు ఆదివారం ఉ॥ సా॥)	ఆంధ్ర డ్రమెటిక్ & లిటరరీ సొసైటీ. సాక్చి.
ఖరగ్ పూరు	4, ఉ॥ సా॥	మెసర్సు యునైటెడ్ మెడికల్ స్టోర్సు, కెమిస్ట్సు & డ్రగిస్ట్సు: ఎస్. ఓ. ఇ. 155, రైల్వే మార్కెటు.
రాయపూర్	25, ఉ॥ సా॥	మెసర్సు C. P. మెడికల్ స్టోర్సు, కెమిస్ట్ & డ్రగిస్ట్సు, సాదర్ బజారు

జమ్మి వెంకటరమణయ్య & సన్సు. (Tel No. 118)

బ్రాంచీలు: * గుండా కృష్ణమూర్తి బిల్డింగ్ : 17/829, నాగేశ్వరరావు పంతులురోడ్, గాంధీనగర్ P. O., విజయవాడ-2.
* ఓరుగంటివారి వీధి, విజయనగరం సిటీ, * 182/1, హారిసన్ రోడ్, కలకత్తా.

శ్రీశైల ప్రాంతంలో నివసించే చెంచులవాళ్లు.

—ఫోటో: నందగోపాల్, హైదరాబాదు.

సరస విరసాలు

(27-వ పేజీ తరువాయి)

నంతపాడాడు. ఆ ముగ్గురు మధ్యా నే నొంటరివాడిని కావడంతో ఏమీ అనలేక వారితోపాటు నవ్వేసి ఊరుకొన్నాను. అయితే ఏంనాకు తలకొట్టేసి నట్లనిపించింది. దుర్మార్గులు నన్ను ఆహ్వానించి ఇలాపరాభవిస్తారా! అనిపండ్లు పటపటలాడించుకొన్నాను ఎవ్వరికీ వినిపించకుండా.

తరువాత, తరువాత ఎందుకైనామంచిదని సరసం నేర్చుకొన్నాననుకోండి. ఈ సరసం నేర్చుకొనక ముందు నాకు మా ఆవిడకూ నిత్యం కీచులాట జరుగుతుండేసరికి మా నాయనమ్మ పిలిచి-"నీకూ మీ తాతయ్య పోలిక లొచ్చాయారేరా! ఆయనా ఇలాగే తెల్లారిలేస్తేపడుకోబోయేవరకు నాతోపోట్లాడుతూనే ఉండేవారు- నన్ను ఒకనాడుకో వేయడం మా మామగారు విని "ఆడపిల్లనెందుకు నోరుచేసుకుంటావు" అనిఆయన చివాట్లుపెట్టారు. ఆయన గారికి అభిమానం ముంచుకొచ్చి ఇంట్లోంచి వెళ్ళిపోయి ప్రక్క ఊళ్లో వారిస్నేహితుడుంటే వాళ్లఇంటికి వెళ్లారు- రెండురోజులవరకూ రాకపోయే సరికి నామనస్సులో దిగులుదిగులుగా ఉండటంచూసి, మామామగారు "మరేంపర్వాలేదులేమ్మా, రేపటికివాడేవస్తాడు-అంతగా రేపు రాకపోతే నేను వెళ్లితీసుకొస్తాను-ఎక్కడికిపోతాడుగనక" అని అన్నారు. ఆ రాత్రి మూడుగంటలకి ఎవరోదబదబా తలుపుబాదుతుంటే తీరాతీసి చూద్దునుకదా- మీ తాతయ్య లోపలికివస్తూనే- "పొద్దుపోకట మాలస్యం-తలుపులు బిడాయించుక్కూర్చుంటారు ముష్టిమూక"అంటూ గుర్రుమితగాదా మొదలెట్టారు. నాకునవ్వాగక- "ఏమండీ మళ్ళా నాతో తగవు ఆడటానికే వచ్చారా ఏమిటి?" అన్నాను. అంతటితో ఆయన చల్లబడి- "నిజమే నే- యీరెండు రోజులూ నీతో పోట్లాడక పోవడం మూలాన్నేమో నిద్రాహారాలు లేవు. ఇవ్వాళ ఇంకా ఆగలేక ఏమీ తోచకబయల్దేరి వచ్చేశాను. రోజుకొకసారైనా నీతో పోట్లాడితేగాని నాకునిద్రపట్టదే" అని ఫక్కున నవ్వారు" అని ఆమె చిన్ననాటి అనుభవం ఒకటి చెప్పేసరికి- నాకూ, మాఆవిడకూ నవ్వాగలేదంటే ఇనుమంతైనా అతిశయోక్తి లేదంటేనమ్మండి.

సరసం తెలియకపోవటం వారసత్వంగా కూడా వచ్చేదుర్గుణమేమో- విరసమూ ఒక సరసమేకాబోలు-సరసం లేకపోతేసంసారం నిస్సారమూ, నీరసమూ- కళాకాంతులే ఉండవు-అని అప్పుడునిజంగా నాకనిపించిన మాటమాత్రం వాస్తవం. ★